# ప్రజల మధ్య ఉండే నాయకుడు 'పుట్ట'


కమాన్‌పూర్: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పాటకు డ్యాన్స్ చేస్తున్న నాయకులు

- మంథని ఎమ్మెల్యేగా మధూకర్‌ను గెలిపించండి
- ఓటు వేసి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి : మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ
- విస్తృతంగా ఎన్నికల ప్రచారం

మంథని, నవంబర్ 25: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే గొప్ప నాయకుడు పుట్ట మధూకర్ అని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా పట్టణంలోని 12వ వార్డులో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. వార్డులోని గడప గడపకూ వెళ్లి బీఆర్‌ఎస్ సర్కారు చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించచారు. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా మంథని నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓటు వేయాలని కోరారు. వార్డులోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మంథని నియోజకవర్గ ప్రజల ఓట్లతో ఉన్నత పదవులు పొందిన కాంగ్రెస్ నాయకులు ఈప్రాంతలోని సమస్యలను పట్టించుకో లేదన్నారు. పుట్ట మధూకర్ ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. నియోజకవర్గ స్థితిగతులను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ద్వారా కోట్లాది రూపాయల నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా తన సొంత డబ్బులతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. పుట్ట మధూకర్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓటమి పాలవ్వడానికి కారకులయ్యారన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దన్నారు. ఓట్లు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులు, ఆ పార్టీ ఎమ్మెల్యేను ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో అని ప్రశ్నించాలని ప్రజలను కోరారు. ఆమె వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరెపల్లి కుమార్, వీకే. రవి, నక్క నాగేంద్ర శంకర్, గొబ్బూరి వంశీ, గర్రెపల్లి సత్యనారాయణ, ఎంఎస్.రెడ్డి, సుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

**పుట్ట మధును గెలిపించండి**

కమాన్‌పూర్, నవంబర్ 25: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంతో పాటు జూలపల్లి, గుండారం,నాగారం, రొంపికుంట, పెంచికల్‌పేట, సిద్దిపల్లె, పేరపల్లి, గొల్లపల్లిలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ అమలు చేస్తున్న, సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఇంటింటికీ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేశారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ పాటలకు డ్యాన్స్ చేసి ఉత్సాహ పరిచారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


మంథని : ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ శైలజ


కమాన్‌పూర్ : నమూనా ఈవీఎంతో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# బడుగుల పిడికిలి పుట్ట మధూకర్

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విక్రమ్ గౌడ్**

మంథని, నవంబర్ 25: అసెంబ్లీలో బడుగుల గొంతు వినిపించాలంటే బహుజన బిడ్డ పుట్ట మధుకర్‌ను ఈ ప్రాంత ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ విక్రమ్ గౌడ్ అన్నారు. మంథని ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడారు. బడుగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పుట్ట మధుకర్ మనకు పిడికిలిలా ఉన్నారన్నారు. బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పుట్ట మధూకర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.బీసీ విద్యార్థులకు విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పించాలని పుట్ట మధుకర్ అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. బహుజనులు రాజ్యాధికారం సాధించాలంటే బహుజన నాయకుడు పుట్ట మధును అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఇజ్జగిరి సమ్మయ్య, బీసీ సంఘం నాయకులు రాపోలు రమేశ్, తోట రాజ్ కుమార్, ప్రసాద్ గౌడ్,జక్కుల సతీశ్ ఉన్నారు


మంథని : మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

**బీసీల ఆత్మగౌరవానికి ప్రతీక పుట్ట మధు**

మల్హార్, నవంబర్ 25 : బీసీల ఆత్మగౌరవా నికి ప్రతీక పుట్ట మధూకర్ అని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్ అ న్నారు.మల్హార్ మండలం ఎడ్లపల్లి (శభాష్ నగర్), రుద్రారంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం మంథని నియోజకవర్గాన్ని అగ్రవర్ణాలే ఏలుతు న్నాయన్నారు. కేవలం ఒక్కసారి మాత్రమే బీసీ బిడ్డ పుట్ట మధు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారన్నారు. మళ్లీ గెలిపించుకునే బాధ్యత బీసీలదేనని చెప్పా రు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్య క్షుడు నల్లవెల్లి శంకర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు విజయగిరి సమ్మ య్య, నాయకులు పగడాల నారాయణ,బత్తుల తిరుపతి, భద్రపు సమ్మయ్య అక్కినవేని సుమన్, శ్రీశైలంచ ఉప సర్పంచ్ తిరుపతి, సతీశ్, మందోట రాజబాబు, పిలమరి నరేశ్, శ్రీరాముల ప్రశాంత్, తోట సత్యనారాయణ, రేగటి అశోక్, అప్పాల కొమురయ్య పాల్గొన్నారు.


మల్హార్ : రుద్రారంలో మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

## చిన్నారి పెద్ద మనసు

మంథని, నవంబర్ 25: స్థానిక కృష్ణవేణి పాఠశాలకు చెందిన రెండో తరగతి విద్యార్థిని రౌతు అక్షయ తన పెద్దమనసు చాటుకుంది. అక్షయ రూ. 3వేలు సేకరించి ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ సంస్థకు విరాళంగా అందజేసింది. ఈ సందర్భంగా చిన్నారిని పాఠశాల ప్రిన్సిపాల్ జాఫర్ ప్రత్యేకంగా అభినందించారు. జ్ఞాపిక అందించి ప్రశంసించారు. విద్యార్థులు చదువుతో పాటు సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. చిన్న వయసులో విరాళాలు సేకరించి అందించిన అక్షయను పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.



చిన్నారికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ప్రిన్సిపాల్


**Format C-1**
(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases:**

*(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr)*

Name and address of Candidate: **PUTTA MADHUKAR**, H.No. 2-15/8B, Srirama Colony, Manthani, Dist: Peddapalli-505184

Name of the political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

Name of the Election : TELANAGAN STATE LEGISLATIVE ASSEMBLY

Name of the Constituency : **24-MANTHANI**

**I, PUTTA MADHUKAR** a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending criminal Cases | | | Details about cases of conviction of Criminal Cases | |
|---|---|---|---|---|---|
| | Name of court | Case No. and Status of Case | Section (s) of Acts concerned and brief description of offence (s) | Name of the Court & date (s) of Order (s) | Description of offence (s) & Punishment imposed. |
| 1 | Charge sheet Not yet filed | FIR No. 131/2023 P.S Advai Mutharam Dt. Bhupalapally | 171G, 188, 505, 504 R/W 34 IPC And Sec. 123(3A) and 125 of RP Act, A complaint was filed before Returning officer 24-Manthani Assembly Constuency by a congres party member and on the recommendation of RO-Manthani, the present case was registered on the allegation of violation of Model code of conduct of Election | NIL | NIL |

In the case of election to Council of states or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituence.